క్లుప్తంగా

అరుణగిరిపై అభిషేక పూజలు


ప్రత్యేక అలంకరణలో స్వామి వారు

వెదురుకుప్పం: మండలంలోని డీఆర్‌ఎస్‌కం డ్రిగ సమీపంలో అరుణగిరిపై వెలసిన జ్ఞాన ప్రసూనాంబ సమేత కొండమల్లీశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామి వారికి అభిషేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వేకువజామునే సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం కొండమల్లీశునికి పాలాభిషేకం చేశారు. అలాగే ఆలయ ఆవరణలో ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామికి పూజలు చేశారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక


పార్టీలో చేరిన వారితో డిప్యూటీ సీఎం

వెదురుకుప్పం: మండలంలోని తిరుమలయ్య పల్లె పంచాయతీ వడ్డిఇండ్లు గ్రామంలో 15 కుటుంబాలకు చెందిన యువత టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆదివారం రాత్రి జరిగిన ఎన్నికల ప్రచారంలో ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి సమక్షంలో వారు పార్టీ కండువాలు కప్పుకున్నారు. తమకు జగనన్న ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని అందుకే వైఎస్సార్‌సీపీలోనే చేరామన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి, రాము, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు పట్టం కట్టండి

పాలసముద్రం: సంక్షేమ పాలనకే మరోమారు పట్టం కట్టాలని మండల కన్వీనర్ తులసి యాదవ్, జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్ తెలిపారు. సోమవారం సర్పంచ్ జీవిత, ఎంపీటీసీ కుప్పమ్మ, మాజీ సర్పంచ్ షణ్ముగరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలతో కలసి తిరుమలరాజుపురం, గంగమాంబపురం పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. జీడీ నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ అయ్యప్ప, మహేష్‌బాబు, ఎంపీటీసీ గోవిందరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి చిరునామా జగనన్న



ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి, మంత్రి నారాయణస్వామిపై పూలవర్షం కురిపిస్తున్న నాయకులు, వైఎస్సార్‌సీపీలో చేరిన లక్ష్మితో కృపాలక్ష్మి

- నిత్యం ప్రజాసేవలోనే ఉంటా
- మీ ఆడబిడ్డగా ఆదరించండి
- జీడీనెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి

కార్వేటినగరం: గత ఐదేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందించి వారి ప్రగతికి ప్రతి రూపంగా నిలిచారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. సోమవారం మండల పరిధిలోని అన్నూరు పంచాయతీలోని అల్లాగుంట, మిట్టదళితవాడ గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి, ఎంపీపీ లత, సర్పంచ్ సుందర్‌రాజ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి మాట్లాడుతూ జగనన్న ఆశీస్సులతో, తన తండ్రి నారాయణ స్వామి అడుగు జాడల్లో నడుస్తూ ప్రజాసేవకే అంకితమవుతానని తెలిపారు. మీ ఇంటి బిడ్డగా ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు.


తండ్రీ, తనయలకు గజమాలతో స్వాగతం

నా ప్రాణం ఉన్నంత వరకు నారాయణస్వామితోనే..

నా ప్రాణం ఉన్నంతవరకు డిప్యూటీ సీఎం నారాయణస్వామితో పయనిస్తానని టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ థామస్ సోదరుడు సుందర్‌రాజ్ అన్నారు. తనకు రాజకీయ భిక్ష పెట్టి తన ఎదుగుదలకు కృషి చేసిన కళత్తూరు కుటుంబానికీ రుణపడి ఉంటానని, ఎమ్మెల్యేగా తన సోదరి కృపాలక్ష్మిని గెలిపించుకుంటామని మంత్రికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న థామస్ సొంత గ్రామంలో సోమవారం జగనన్న నినాదాలు మార్మోగాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి థామస్ సొంత గ్రామం అల్లాగుంటకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామికి, ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మికి సర్పంచ్ సుందర్‌రాజ్ క్రేన్ సహాయంతో గజమాల వేసి పూలవర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. అలాగే మాజీ సర్పంచ్ అమీద్ కుటుంబ సభ్యులు కూడా మంత్రిని గజమాలతో ఘనంగా సన్మానించారు. ఇదే అల్లాగుంటకు చెందిన వి.లక్ష్మి, అన్నూరు గ్రామానికి చెందిన జయ మందడి మంత్రి నారాయణస్వామి సమక్షంలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల కన్వీనర్ శేఖర్‌రాజు, మాజీ కన్వీనర్ ధనుంజయవర్మ, సింగిల్‌విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి, ధనుంజయరెడ్డి, బండి జగదీష్‌రెడ్డి, శేఖర్, దయాళన్, సాము, రాజగంభీరం, ధన్‌రాజ్, స్టీఫెన్, బుల్లిరెడ్డి, గోపి, ఢిల్లీ, ఏలుమలై, వేణు, ప్రవీణ్, దిలీప్, కుమార్, చిరంజీవి, శేఖర్‌యాదవ్, దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమం


కలవగుంటలో ప్రచారం చేస్తున్న నాయకులు

పెనుమూరు(కార్వేటినగరం): ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మిని, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను గెలిపించాలని ఎంపీపీ హేమలత రెడ్డి కోరారు. కలవగుంటలో సర్పంచ్ రామచంద్రయ్య, పెనుమూరులో మండల బలిజ సంఘం అధ్యక్షుడు కొర్రా సుధాకర్, పెనుమూరు అంబేడ్కర్ కాలనీ, పాళ్యం యానాదకాలనీలో ఎంపీటీసీ సభ్యులు జమున ఆధ్వర్యంలో సోమవారం ఎన్నికల ప్రచారం జరిగింది. మండల అధ్యక్షుడు విజయకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ జ్యోతి, సర్పంచ్ దూది వెంకటేష్, నాయకులు పాల్గొన్నారు.

కృపాలక్ష్మిని గెలిపించండి

గంగాధరనెల్లూరు: గంగాధరనెల్లూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మిని, చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి రెడ్డెప్పను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మండల కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని కోట్రకోనలో స్థానిక నాయకులు, కార్యకర్తలు సోమవారం భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పూర్ణచంద్రారెడ్డి, రాష్ట్ర గ్రీనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు వేల్కూరు బాబురెడ్డి, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు వెంకట రెడ్డి, సర్పంచ్ సుభాషిణి, ఎంపీటీసీ జయంతి తదితరులు పాల్గొన్నారు.

మేలు చేశామని భావిస్తేనే ఆదరించండి

శ్రీరంగరాజపురం: సంక్షేమ పథకాలతో ప్రతి గడపలో సంక్షేమ కాంతులు వెల్లివిరుస్తున్నాయని మండల ఎంపీపీ సరిత, మండల కన్వీనర్ మణి అన్నారు. మండలంలోని తయ్యూరు, ఒడ్డుపల్లి, పుల్లూరు గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ రమణప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ వరదమ్మ, నాయకులు పాల్గొన్నారు.

నవరత్నాలతో సంక్షేమం

వెదురుకుప్పం: సీఎం జగనన్నను సీఎం చేసుకుంటే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రజలకు వివరించారు. సోమవారం మండలంలోని కొమరగుంట, మాంబేడు, నల్లవెగనపల్లె, ఆళ్లమడుగు, బొమ్మయ్యపల్లె, వెదురుకుప్పం, జక్కిదొన గ్రామ సచివాలయాల పరిధిలో ప్రచారం చేసినట్లు మండల పార్టీ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి తెలిపారు.

టీడీపీ ప్రచార రథం చక్కర్లు


పోలింగ్ కేంద్రం ఎదురుగా టీడీపీ ప్రచార రథం

గంగాధరనెల్లూరు: నియోజకవర్గ కేంద్రంలోని జీడీ నెల్లూరు ఎంపీపీ పాఠశాలలో సోమవారం రెండవ రోజు ఉద్యోగస్తుల పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ జరుగుతుండగా తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రచార రథం పోలింగ్ కేంద్రం చుట్టూ చక్కర్లు కొట్టింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా, పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ కొనసాగుతున్నా కూడా టీడీపీ అభ్యర్థి థామస్ ఫొటోతో కూడిన ప్రచార రథం మైక్‌లో పాటలు అధిక శబ్దం వినిపించేలా తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోలేదు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్

గంగాధర నెల్లూరు: ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని జీడీ నెల్లూరు ఎంపీపీ పాఠశాలలో రెండవ రోజు పోస్టల్ బాలెట్ పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. రెండవ రోజు 419 మంది ఓటు వేయగా, మొత్తం 1756 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఆర్‌ఓ వెంకట శివ తెలిపారు.

రోజమ్మను గెలిపించండి


పుత్తూరు మండలంలో ప్రచారం చేస్తున్న జ్యోతి

పుత్తూరు: నగరి నియోజకవర్గ ప్రజల కోసం పాటు పడుతున్న పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజాకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆమె వదిన జ్యోతి ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం పుత్తూరు మండలం పరమేశ్వరమంగళం, దళితవాడ, ఆదిఆంధ్రవాడ, వడ్డిండ్లులో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. జగనన్న సైనికురాలిగా, మీ ఇంటి ఆడపడుచుగా అహర్నిశలు ప్రజాక్షేమం కోసం పని చేస్తున్న మంత్రి రోజమ్మను నగరి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మునివేలు నాయకులు పాల్గొన్నారు.

వడమాలపేటలో..

పుత్తూరు: మీ ఇంట్లో మంచి జరిగి ఉంటేనే జగనన్నకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయండని వైఎస్సార్‌సీపీ నేత వై.రామ్‌ప్రసాద్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం వడమాలపేట మండలం వెంకటరెడ్డి కండ్రిగ, తిప్పారెడ్డి కండ్రిగ, బాలినాయుడు కండ్రిగల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన ఇంటింటికీ తిరుగుతూ మంత్రి రోజమ్మను నగరి ఎమ్మెల్యేగా మరోమారు గెలిపించాలని కోరారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

తిరుపతి రూరల్: పూతలపట్టు–నాయుడుపేట జాతీయ రహదారిపై తనపల్లి క్రాస్ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. వడమాలపేట మండలం యనమలపాళెంకు చెందిన అజయ్‌సాయి(45) తన ఇద్దరు పిల్లలతో కలసి బైక్‌పై తిరుపతికి వచ్చాడు. పని పూర్తి కాగానే స్వగ్రామానికి బయల్దేరగా తనపల్లి క్రాస్ వద్దకు చేరుకోగానే అమరరాజా కంపెనీకి చెందిన బస్సు అతి వేగంగా వచ్చి వీరి బైక్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో అజయ్‌సాయి తలకు తీవ్రగాయమైంది. పిల్లలకు స్వల్ప గాయాలయ్యాయి. బాధితున్ని రుయా ఆస్పత్రికి తరలించారు. తీవ్ర రక్తస్రావం కావడంతో అజయ్‌సాయి చికిత్స పొందుతూ మృతి చెందాడు. తిరుపతి రూరల్ ఎస్‌ఐ షెక్షావలి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

హోమ్ ఓటింగ్ వేసిన 80 మంది ఓటర్లు


పుత్తూరులో ఇంట్లోనే ఓటు వేస్తున్న వృద్ధుడు

నగరి: నియోజకవర్గంలో 80 మంది ఓటర్లు సోమవారం హోంఓటింగ్ సదుపాయాన్ని వినియోగించుకున్నారు. 2024 సాధారణ ఎన్నికల్లో భాగంగా, రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా మొట్టమొదటిసారిగా హోంఓటింగ్‌ను ప్రవేశపెట్టారు. 85 ఏళ్లకు పైబడిన వయోవృద్ధులు, 40 శాతంకన్నా ఎక్కువ వికలత్వం ఉన్నవారికి ఇంటి వద్దే ఓటు వేసుకునే సదుపాయం కల్పించారు. 170–నగరి అసెంబ్లీ నియోజకవర్గంలోని వడమాలపేటలో 10 మంది, పుత్తూరు మండలంలో 7, విజయపురం మండలంలో 8, పుత్తూరు మున్సిపాలిటీలో 20, నగరి రూరల్‌లో–09, నగరి మున్సిపాలిటీలో–27 మంది హోంఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. సోమవారం 7 పోలింగ్ బృందాల ద్వారా ఎన్నికల అధికారి కె.వెంకట రెడ్డి హోంఓటింగ్‌ను పూర్తిచేశారు. 93 మందికి గాను 80 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మిగిలిన వారు మంగళవారం వేయాలని ఆర్‌ఓ తెలిపారు.

మునిరత్నం సేవలు ఆదర్శనీయం


సర్టిఫికెట్లు అందుకుంటున్న మహిళలు

పుత్తూరు: రాష్ట్రీయ సేవా సమితి (రాస్) వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ డాక్టర్ గుత్తా మునిరత్నం సేవలు ఆదర్శనీయమని యూనియన్ బ్యాంక్ మేనేజర్ డి.తులసీరామ్ అన్నారు. సోమవారం స్థానిక రాస్ కార్యాలయంలో మునిరత్నం మూడవ వర్ధంతిని సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న తులసీరామ్ మాట్లాడుతూ మహిళా సాధికారిత కోసం అహర్నిశలు పాటుపడిన వ్యక్తి మునిరత్నం అని కొనియాడారు. రాస్ సంస్థ ద్వారా వివిధ చేతి వృత్తుల్లో శిక్షణ పొందిన మహిళలకు తమ బ్యాంకు ద్వారా రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జన్ శిక్షణ్ సంస్థాన్ ఆధ్వర్యంలో 3 నెలల ఉచిత టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ పొందిన 180 మంది మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జేఎస్ఎస్ అధికారి హరి, రాస్ అధికారి రవి, అసిస్టెంట్ బ్యాంకు మేనేజర్ ప్రశాంత్‌బాబు, ప్రకాష్, మునిశేఖర్, తేజు తదితరులు పాల్గొన్నారు.

దళితులంటేనే టీడీపీకి చులకన


ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న చిత్తూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి

చిత్తూరు రూరల్(కాణిపాకం): దళితులందరూ వైఎస్సార్‌సీపీకి అండగా ఉన్నారని, టీడీపీ వాళ్లకు కడుపు మంటగా ఉందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి అన్నారు. చిత్తూరు మండలం తుమ్మింద గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. తొలుత గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ టీడీపీకి దళిత మహిళలంటే కూడా తమ్ముళ్లకు చిన్నచూపని చెప్పారు. రెండు రోజుల క్రితం టీడీపీ అభ్యర్థి దళిత మహిళలను అసభ్యకరంగా మాట్లాడిన ఘటన గుర్తు చేశారు. ఇలాంటివారికి ఓటు అనే ఆయుధంతో మహిళలంతా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు తరహాలోనే టీడీపీ చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి సైతం దళితులను చులకనగా చూస్తున్నారన్నారు. దళిత మహిళలకు ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మాత్రమే దళితులకు అన్ని రకాలుగా మేలు జరిగిందనే విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో నారాసుర పాలన రాకుండా ఉండాలంటే మనమంతా కలిసికట్టుగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. మండల కన్వీనర్ త్యాగరాజులు, వైస్ ఎంపీపీలు రంజని, జయరాం, నాయకులు సంపత్, తుమ్మింద కుమార్, నంద, సురేష్, జయపాల్ నాయుడు, తులసి, రాజేంద్ర, వెంకటేష్, జగదీష్, బాబు, కుమార్ పాల్గొన్నారు.

గురజాలపై సుమోటోగా కేసు నమోదు చేయాలి

గుడిపాల: చిత్తూరు టీడీపీ అభ్యర్థి గురజాల జగన్‌మోహన్‌పై సుమోటోగా కేసు నమోదు చేయాలంటూ సోమవారం మండలంలో దళితనాయకులు, మహిళలు రోడ్డుపై బైఠాయించారు. టీడీపీ నాయకులకు దళితులంటే అంత అలుసా అంటూ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం వైఎస్సార్ సీపీ కార్యాలయం ఆవరణలో మండల ఎస్సీ నాయకులు రజినీకాంత్, శిలంబరసన్, సామువేల్, కారిమేఘన్, రాజా,రఘు, క్రిష్ణన్, దిలీప్, ప్రేమ్, సూర్య, సంపత్, బాలాజి, యోవాన్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. వారు మాట్లాడుతూ టీడీపీ చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్‌మోహన్ "మీరు మొగుళ్లను వదిలేస్తారంట కదా.." అంటూ హేళనగా మాట్లాడడం చాలా బాధాకరమన్నారు. ఇకపై మండలంలో ఆయన మాట్లాడిన వీడియోలను ప్రతి ఒక్కరికీ చూపిస్తామన్నారు. వెంటనే ఎన్నికల కమిషన్ ఆయనపై సుమోటోగా కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.

నాడు-నేడు పథకంలో ఆధునీకరించిన ఆర్కేఎస్సార్ ఉన్నత పాఠశాల



జీడీనెల్లూరు.. అభివృద్ధిలో జోరు


గంగాధరనెల్లూరులో నిర్మాణం చేపట్టిన వైఎస్సార్ ఆరోగ్యకేంద్రం


అన్నూరులో నిర్మించిన సచివాలయ భవనం


కార్వేటినగరంలో నిర్మాణం చేపడుతున్న 50 పడకల ఆస్పత్రి

- నియోజకవర్గంలో పరుగులు పెట్టిన అభివృద్ధి
- రూ.వందల కోట్ల మేర సంక్షేమ ఫలాలు
- ఉప ముఖ్యమంత్రి నారాయస్వామి చొరవతో మారిన జీడీనెల్లూరు రూపురేఖలు


పాలసముద్రంలో నిర్మించిన రైతు భరోసా కేంద్రం

కార్వేటినగరం: స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జీడీనెల్లూరు నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోక వెనుకబడిపోయింది. అభివృద్ధికి ఆమడదూరంలో నిలిచింది. 2014 ఎన్నికల్లో జీడీనెల్లూరు ఎస్సీ నియోజకవర్గం కావడంతో ఎమ్మెల్యేగా వైఎస్సార్‌సీపీ తరపున కళత్తూరు నారాయణ స్వామి గెలుపొందారు. అయితే టీడీపీ ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధిపై శీతకన్ను వేసింది. అడుగడుగునా టీడీపీ నేతలు అభివృద్ధికి అడ్డుపడ్డారు. అయితే 2019లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టగానే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో డిప్యూటీ సీఎంగా కళత్తూరు నారాయణస్వామి చర్చించి రూ.వందల కోట్లు నిధులు మంజూరు చేసి నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెట్టించారు.

రోడ్లు లేని గ్రామాలకు రోడ్లు వేయించి బస్సు సౌకర్యం కల్పించారు. అలాగే అటవీ ప్రాంతాల్లో ఉన్న రోడ్లను డీఫారెస్టు చేసి వాటికి పూర్వవైభవం కల్పించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేశారు. పెనుమూరు, కార్వేటినగరంలో రూ.27 కోట్లతో రెండు 50 పడకల ఆస్పత్రుల నిర్మాణం చేపడుతున్నారు. అదేవిధంగా పెనుమూరు కనిగిరి వేంకటేశ్వరస్వామి ఆలయం, కార్వేటినగరం వరద వేంకటేశ్వరస్వామి ఆలయాలను టీటీడీలో విలీనం చేశారు. ఎన్టీఆర్ జలాశయం ఆధునీకరణకు రూ.192 కోట్లు, కుశస్థలి నదిపై ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.27 కోట్లు ఇలా నియోజకవర్గ అభివృద్ధికి సుమారు రూ.829 కోట్లు వెచ్చించడంతో రూపురేఖలే మారిపోయాయి. అలాగే సంక్షేమ పథకాల కింద రూ.1,613 కోట్లు ప్రజలకు లబ్ధి చేకూరింది.

నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు వెచ్చించిన నిధులు..

1) సంక్షేమ పథకాలకు	రూ.1.613 కోట్లు
2) 72 సచివాలయ నిర్మాణానికి	రూ.951 కోట్లు
3)ఆర్బీకే భవన నిర్మాణాలకు	రూ.20.21 కోట్లు
4) గ్రామాల్లో డ్రైనేజీలనిర్మాణానికి	రూ.6.10 కోట్లు
5) రోడ్ల నిర్మాణానికి 47 కిలోమీటర్లకు	రూ.52.9 కోట్లు
6) గ్రామీణ ప్రాంతంలో బీటీ రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణానికి	రూ.102.78 కోట్లు వెచ్చింపు
9) నియోజకవర్గ స్థాయిలో ఆలయాల నిర్మాణానికి	రూ.22 కోట్లు
10) నియోజకవర్గ స్థాయిలో రెండు 50 పడకల ఆస్పత్రి నిర్మాణానికి	రూ.23.10 కోట్లు
11) నాడు-నేడు పాఠశాలల ఆధునీకరణకు	రూ.123 కోట్లు
12) వెల్‌నెస్ క్లినిక్ సెంటర్ల 22 నిర్మాణం చేశారు	రూ.462 కోట్లు
13) వరద వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి	రూ.4 కోట్లు
14)పెనుమూరు బస్టాండ్ అభివృద్ధికి	రూ.1.40 కోట్లు
15) కనిగిరి వేంకటేశ్వరస్వామి ఆలయం, కల్యాణ మండపం	రూ.4 కోట్లు
16) పెనుమూరులో వీఐపీ రోడ్లకు	రూ.38 కోట్లు
17)పెనుమూరు క్రాస్ నుంచి పెనుమూరు వరకు తారు రోడ్డు	రూ.5.50 కోట్లు
18) వత్తూలూరులో అగస్త్రీశ్వరస్వామి ఆలయం అభివృద్ధికి	రూ.2.50 కోట్లు
19) కార్వేటినగరం స్కంధపుష్కరిణిలో నీరాళి మండపం నిర్మాణానికి	రూ.1.60 లక్షలు
20) నియోజకవర్గ పరిధిలో ఆలయాల నిర్మాణానికి	రూ.8.50 కోట్లు
21) కృష్ణాపురం జలాశయం కాలువల ఆధునీకరణకు	రూ.15 కోట్లు
22) కార్వేటినగరం సుబ్రమణ్యస్వామి ఆలయ అభివృద్ధికి	రూ.1.40 లక్షలు
23) కార్వేటినగరం కుప్పానిగుంట ఫారెస్టులో ఎకో పార్కు ఏర్పాటుకు	రూ.2 కోట్లు
24) కమ్యూనిటీ భవనం నిర్మాణానికి	రూ.33 లక్షలు
25) నియోజకవర్గంలో ఓవర్‌హెడ్ ట్యాంకు (216)ల నిర్మాణానికి	రూ.5.40 కోట్లు
26) కార్వేటినగరంలో టీటీడీ కల్యాణ మండపం, రోడ్డు నిర్మాణానికి	రూ.కోటి
27) కార్వేటినగరం కాశీవిశ్వేశరస్వామి ఆలయ అభివృద్ధికి	రూ.70 లక్షలు
31) ఆరిమాని గంగమ్మ ఆలయ అభివృద్ధికి	రూ.1.95 కోట్లు
32) కుశస్థలీనదిపై హైలెవల్ బ్రిడ్జి ఏర్పాటుకు	రూ.27 కోట్లు
33) శ్రీరంగరాజపురం మండలంలో బీటీ రోడ్ల నిర్మాణానికి	రూ.8 కోట్లు
34) సీసీ రోడ్ల నిర్మాణానికి	రూ.7 కోట్లు
35) కొత్తపల్లి మిట్ట నుంచి పచ్చికాపల్లం వరకు రోడ్డు మరమ్మతుల కోసం	రూ.9 కోట్లు
36) మినరల్ ప్లాంట్లు (55)	రూ.1.65 లక్షలు
37) వెదురుకుప్పం షాపింగ్ కాంప్లెక్స్	రూ.50 లక్షలు
38) వెదురుకుప్పం డ్రైనేజీ నిర్మాణానికి	రూ.కోటి
39) డిగ్రీ కళాశాల నిర్మాణానికి	రూ.17.82 కోట్లు
40) వెదురుకుప్పం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి	రూ.1.5 కోట్లు
41) జక్కదొనలో సబ్‌స్టేషన్ నిర్మాణానికి	రూ.11 కోట్లు
42) వెదురుకుప్పంలో అగ్నిమాపక కేంద్రం నిర్మాణానికి	రూ.55 లక్షలు
43) బస్టాండ్‌ల అభివృద్ధికి	రూ.40 లక్షలు


పెనుమూరు మండలం బలిజపల్లిలో డ్రైనేజీ నిర్మాణం, ఎన్టీఆర్ జలాశయం, వెదురుకుప్పంలో షాపింగ్ కాంప్లెక్స్